గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము

భారత వాతావరణ సంస్థ

ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం

లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్


# వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 02-12-2022**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2022-12-02 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2022-12-03 | 2022-12-04 | 2022-12-05 | 2022-12-06 | 2022-12-07 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 0.0 | 6.0 | 5.0 | 0.0 | 0.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 28.3 | 28.5 | 28.4 | 28.6 | 28.6 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 21.7 | 21.8 | 22.0 | 21.5 | 20.3 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 92 | 90 | 88 | 87 | 89 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 68 | 65 | 63 | 61 | 64 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 5.0 | 6.0 | 6.0 | 4.0 | 8.0 |
| గాలి దిశ (డిగ్రీ) | 70 | 70 | 70 | 70 | 30 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 4 | 6 | 6 | 5 | 6 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో ఆకాశం పాక్షికంగా మేఘావృతమై వుండి అక్కడక్కడ తేలికపాటి జల్లులు కురిసే అవకాశం వున్నది. గరిష్ఠ ఉష్ణోగ్రత 28-29 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 21-22 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

ప్రస్తుత వాతావరణం వరిలో అగ్గి తెగులు ఆశించడానికి అనుకూలం. నివారణగా ట్రైసైక్లాజోల్ @ 0.6 మి.లీ./లీ. నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

పొడి వాతావరణ పరిస్థితులలో విత్తుటకు తగినంత తేమ ఉన్నప్పుడు డిసెంబర్ మొదటి పక్షంలో వేరుశనగ విత్తుకొనవచ్చును.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వేరుశనగ | • డిసెంబర్ మొదటి పక్షంలో వేరుశనగ విత్తే రైతులు తప్పనిసరిగా ఇమిడాక్లోప్రిడ్ 600 ఎఫ్.ఎస్. 2 మి.లీ. + 4 మి.లీ. కిలో విత్తనానికి చొ.న. ఆ తరువాత టేబుకోనజోల్ 1 గ్రా. కిలో విత్తనానికి చొ.న. కలిపి విత్తనశుద్ధి చేసి విత్తుకోవాలి. • విత్తుట చేపట్టే ముందు సరైన రకాలైన విశిష్ఠ, ధరణి, నారాయణి, కె-6, కె-9, కదిరి అనంత (70-75 కి./ఎ, విత్తు దూరము: 25.5 x 10); కదిరి అమరావతి, ధీరజ్, ప్రగతి, నిత్య హరిత, కదిరి హరితాంధ్ర (80-85 కి./ఎ, విత్తు దూరము: 22.5 x 10), కె-7, కె-8 బోల్డ్ (85-90 కి./ఎ, విత్తు దూరము: 30 x 10). • పొలం చుట్టూ 4-6 సాళ్ల జొన్న / మొక్క జొన్న పంటలను విధిగా విత్తుకోవాలి. |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వరి | • పొడి వాతావరణం వున్న చోట్ల పిలక దశలో వున్న వరి పంటలో ఎకరాకు 20 కిలోల యూరియ మరియు 10 కిలోల పోటాష్ ను వెధజల్లుకోవాలి. • ప్రస్తుత వాతావరణం వరిలో ఉల్లికోడు ఆశించడానికి అనుకూలం. నివారణగా కార్బోఫురాన్ 3 జి. గుళికలు ఎకరాకు 10 కిలోల చొ.న. వెదజల్లుకోవాలి. • ప్రస్తుత వాతావరణం వరిలో కాండం తొలుచు పురుగు మరియు ఆకుముడత పురుగు ఆశించడానికి అనుకూలం. నివారణగా క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. (లేక) కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రా./ లీ. నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. |
| కంది | • ప్రస్తుతం కంది మరియు ఇతర అపరాలలో మరుకా మచ్చల పురుగు, శనగ పచ్చ పురుగు మరియు ఇతర కాయ తొలుచు పురుగులు ఆశించే అవకాశం వున్నది. నివారణగా నొవల్యురాన్ 1 మి.లీ (లేక) స్పైనోసాడ్ 0.3 మి.లీ (లేక) ఫ్లుబెండమైడ్ 0.2 మి.లీ (లేక) లాంబ్డాసైహలోత్రిన్ 1 మి.లీ (లేక) కొరాజెన్ 0.3 మి.లీ (లేక) ఇమామెక్టిన్ బెంజోయేట్ 0.4 గ్రా./లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| టమోటా | • ప్రస్తుత వాతావరణం టమాటో పంటలో ముందుగా ఆశించు ఆకు మాడు తెగులుకు అనుకూలం. నివారణగా మాంకోజెబ్ (లేదా) క్లోరోథలోనిల్ 2 గ్రా. (లేదా) ప్రోపికొనజోల్ 1 మి.లీ. లీటరు నీటికి చొ.న 15 రోజుల వ్యవధిలో రెండు లేక మూడు సార్లు పిచికారి చేసుకోవాలి. |
| మామిడి | • ప్రస్తుతం మామిడి పంటలో సూక్ష్మ పోషక లోపము కనబడే అవకాశం వుంది. నివారణగా రైతులు ఎరువులు వేసుకుని సూక్ష్మ పోషక లోప నివారణగా లీటరు నీటికి 5 గ్రా. జింకు సల్ఫేట్ + 2.5 గ్రా. ఫెర్రస్ సల్ఫేట్ + 2 గ్రా. బోరాక్స్ + 2 గ్రా. కాల్షియమ్ సల్ఫేట్ + 3 గ్రా. మెగ్నిషియం సల్ఫేట్ కలిపి పిచికారి చేసుకోవాలి. |

## పశువులు ప్రత్యేక సలహా:

| పశువులు | పశువులు ప్రత్యేక సలహా |
|---|---|
| గొర్రెలు | • ప్రస్తుత వాతావరణం గొర్రెలలో ముసర రోగం ఆశించడానికి అనుకూలం. ముందు జాగ్రత్త చర్యగా రైతులు గొర్రెలకు వ్యాక్సినేషన్ చేయించుకోవాలి. తక్కువ ఉష్ణోగ్రతల వలన గొర్రె పిల్లలు చనిపోకుండా పెద్ద చుట్టూ గొనె సంచులను ఏర్పాటు చేసుకోవాలి. పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవాలి. |

## కోళ్లు ప్రత్యేక సలహా:

| కోళ్లు | కోళ్లు ప్రత్యేక సలహా |
|---|---|
| చికెన్ | • ప్రస్తుత వాతావరణం కోళ్లలో కొక్కెర తెగులు ఆశించడానికి అనుకూలం. ముందు జాగ్రత్త చర్యగా కోళ్ళకు వ్యాక్సినేషన్ చేయించుకోవాలి. |